# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్



**రాయికోడ్ వాస్తవ తెలంగాణ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ లక్ష్మణ్ సోదరుడు ప్రవీణ్ మేఘన వివాహ వేడుకల్లో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందు స్వీకరించి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయికుమార్, మునిపల్లి ప్రధాన కార్యదర్శి శశి కుమార్, రాయికోడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం మాజీ ఎంపిటిసి నిరంజన్, సర్పంచ్ లు, నరేష్, మారుతి, మండల నాయకులు రాములు, పండరి చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట మండలం నంది కంది గ్రామ శివారులో వాగులో గుర్తుతెలియని మృతదేహం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**




సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో గల నంది కంది గ్రామ వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం. సదాశివపేట మండలం గల నంది కంది వాగులో బుధవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి దేహం కొట్టుకొచ్చినట్టు కనిపించింది ఇది గుర్తించిన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చినట్టు కనిపించింది ఇది స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మృతుడు అందాల 35 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉంటారు అతని శరీరం పై ఒక బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్ నడుముకు ఎర్రని మొలతాడు మరియు ఎడమ కాలుకు నల్లని దారం కలదు ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టినచో వెంటనే సదాశివపేట పోలీస్ వారికి సంప్రదించగలరని కోరుచున్నాము అన్నారు

## నాగర్ కర్నూల్ కుమ్మర గ్రామం లో జరిగినా పసిపాప మృతిపై తీవ్రంగా మండిపడ్డా జూపల్లి నరేష్ బీజేపీ నాయకులు..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**



మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మర గ్రామంలో మల్లన్న జాతరలో కుల వివక్ష చూపుతూ బలహీన వర్గాలకు చెందిన రజక జాతికి చెందిన రెండు నెలల పసి గుడ్డును ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి తన్నడం తో చనిపోయింది. ఇది మానవ జాతికే మచ్చా అని జూపల్లి నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలయిన తర్వాత కూడా ఈ కుల వివక్షత తో ప్రాణాలు తీయడం అంటే దారుణం అని కలత చెందారు.భారతదేశ ప్రజలందరూ ఒకసారి ఆలోచించాల్సిన విషయం కులాన్ని దూషించుతూ అహంకారంతో ఒక పసి పిల్ల అని చూడకుండా తన్నడం అంటే సమాజం ఎటు పోతుందో ఒకసారి ఆలోచించాలి అని నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు.తొక్కి చంపిన వ్యక్తి ఒక రెడ్డిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు శిక్ష పడకుండా చూస్తుందంటే.. బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేస్తుందో ఒకసారి ఆలోచించండి బీజేపీ నాయకులు జూపల్లి నరేష్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుక పడ్డారు.బీసీ సమాజమంతా తెలుసుకోవలసిన విషయం ఇకనైనా బీసీలంతా ఒక తాటికొచ్చి రజక జాతికి చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఈ విషయంపై ఖండించకపోవడం చాలా బాధాకరం.రజక జాతికి చెంది ఉండి ,రజక జాతికి న్యాయం చేయకపోవడం సిగ్గు సిగ్గు అని జూపల్లి నరేష్ వ్యతిరేకించారు.ఇకనైనా ప్రభుత్వా మోచేతి నీళ్లు తాగడం ఆపి ఎప్పటికప్పుడు రజక జాతికి మీరు జరిగినా అన్యాయాన్ని ఖండించి, తగిన న్యాయం జరిగేలా చూడాల్సినా బాధ్యత రజక నాయకులు బాధ్యత వహించాలని కోరుకుంటున్నాను అని జూపల్లి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా బీసీ మంత్రులు, బీసీ నాయకులు చూడాల్సిందిగా కోరు చున్నాము అని అలగే ప్రభుత్వాన్ని కోరేది ఒకటే పసిప్రాణాన్ని తీసిన వ్యక్తిని చట్ట ప్రకారం శిక్ష ఎకోరుచున్నాముజూపల్లి నరేష్బిజెపి సీనియర్మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాయకులు తెలిపారు

## పద్మానగర్ రింగ్ రోడ్ వద్ద డ్రగ్స్ దందా పై పోలీసుల దాడి

**- 449 గ్రాముల గంజాయి స్వాధీనం -- ఇద్దరు యువకులు అరెస్ట్**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**



మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని పద్మానగర్ రింగ్ రోడ్ వద్ద గంజాయి విక్రయానికి సిద్ధమవుతున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారంపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ (లానూ) ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం బుధవారం (25.02.2026) సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి మొత్తం 449 గ్రాముల గంజాయి లభ్యమైంది. పట్టుబడిన వారు అత్తం శ్రీరామ్ (23), స్వగ్రామం చిట్యాల గ్రామం, వనపర్తి జిల్లా; భండారి రాకేశ్ (23), స్వగ్రామం నగల్ కడ్మూర్ గ్రామం, వనపర్తి జిల్లా అని పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా, కొనుగోలుదారులతో సంప్రదింపుల కోసం ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న నెట్వర్క్ను వెలికితీయడానికి విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే సమాచారమందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వేసవికి ముందే తాగునీటి భరోసా

- దోమడుగు 9వ వార్డులో బోర్ పునరుద్ధరణ
- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- వార్డు కౌన్సిలర్ మద్ది సోని శేఖర్ రెడ్డి
- స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభం

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలతో గుమ్మడిదల మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించింది. మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 9వ వార్డులో నిలిచిపోయిన బోర్ కారణంగా నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు.కొన్ని రోజులుగా బోర్ మోటార్ పనిచేయకపోవడం, నీటి మట్టం తగ్గిపోవడంతో స్థానికులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని తెలుసుకున్న చైర్మన్ వార్డు



కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి, అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టించారు. బోర్ను మరింత లోతుగా ప్రెస్సింగ్ చేసి మరమ్మతులు పూర్తి చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మళ్లీ ప్రారంభమైంది.
వేసవిలో నీటి కొరత తలెత్తకుండా అవసరమైన చోట అదనపు బోర్లు త్రవ్వించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, మురళి, కత్తుల రమేష్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు




**జగదిరిగుట్ట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద




దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.పోలీసుల వేట.. నిందితుడి అరెస్టుఅదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.పోలీసుల సూచనలు.తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# సదాశివ పట్టణంలో వివాహ వేడుకలు పాల్గొన్న టిజీ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల

**- శాసనసభ్యులు చింత ప్రభాకర్**







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో అన్మిశెట్టి సుకుమార్ గారి కుమారుని వివాహ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీజీ ఐఐ సి చైర్మన్ తూర్పు నిర్మల రెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పటేల్ మాజీ కౌన్సిలర్ చింతల్ గోపాల్ ఎమ్మెల్యే గారి తనయుడు చింత సాయినాథ్ వివాహ వేడుకలు పాల్గొని ఒకటైన నూతన దంపతులను ఆశీర్వదించి వారి దాంపత్యం జీవితాంతం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు అలాగే నూతన దంపతులను కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరశైవ లింగాయత్ సమాజా పెద్దలు సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాష్ సతీష్ కుమార్వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు అడిగేజగదీశ్వర్, కోటా గుండప్ప, శివచంద్ర కుమార్ పాటిల్, జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్ పాటిల్, కార్యనిర్వాక అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ నాయి కోటి రామప్ప, బసవరాజు అడ్వకేట్ చేల్మెడ బసవరాజు యువజన అధ్యక్షులు మల్లికార్జున్ గందిగా రాజు సింధూల రవి సతీష్ రాచప్ప వివాహ వేడుకలు పాల్గొన్నారు

## రజక కుటుంబం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మ్యాతరి బాల్ రాజ్ డిమాండ్ చేస్తున్నార**

**వాస్తవ తెలంగాణ ప్రతినిధి. పుల్కల్**
నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబం పై దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటనపై సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో నిర్వహించారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఏదైతే బహుజనుల మీద దళితుల మీద గిరిజనుల మీద బీసీల మీద దాడులు జరుగుతున్నాయి తెలంగాణ ప్రభుత్వం చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవేశిస్తున్నట్టు దాన్ని ఈరోజు ఖండిస్తున్నాం ఏదైతే ఆ యొక్క చిన్న పిల్లను ఏదైతే ఉందో ఈ అమ్మాయి తో మల్లన్న గుడిలో దర్శనానికి వెళితే పాపను చూపిస్తున్నప్పుడు ఆ పాపను చూస్తూ కాలుతో తన్నితే ఆ పాపను హత్య చేసినటువంటి ఎవరైతే ఉన్నారో తుకారం శ్రీనివాస్ రెడ్డి ఉన్నడో దౌర్జన్యం చేసి అగ్రకులానికి పాలనకు భావిస్తున్నాను ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బలహీన వర్గాలతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన వాళ్ల ఓట్లు తీసుకోవడానికి మాత్రమేనా మరి ఆ వర్గాల మీద దాడులు జరిగినప్పుడు ఆ పసిపిల్లలను హత్య చేసినటువంటి వారిని పట్టించుకోకుండా అరెస్టు చేయకుండా ఏదైతే ఆ కుటుంబంలో అన్యాయం జరిగిందో ఏ కుటుంబంలో పసిపిల్ల చనిపోయిందో ఆ కుటుంబం మీదనే కేసు పెట్టి వాళ్లను హింసించడం ఉందో దుర్మార్గమైనటువంటి పాలన దుస్తుల పాలన కాబట్టి మేము ఏదైతే చెబుతున్నాము సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయకముందే వాళ్లపై చర్యలు తీసుకొని వెంటనే వాళ్లను అరెస్టు చేయాలి ఆ యొక్క కుటుంబానికి న్యాయం చేయాలి పసిపిల్లను కోల్పోయిన కుటుంబం ఉందో వారికి ఎక్స్రే చేయాలి ఈ




సందర్భంగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం సంగారెడ్డిలో దళితులు బీసీలు గిరిజనులు బహుజనులు అందరూ కలసి పెద్ద ఎత్తున సంగారెడ్డిలో నిరసన చేస్తామన్నారు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వెంకటేశం సెక్రటరీ దత్తు యూత్ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షులు కృష్ణ దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య పుల్కల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మ్యాతరీ బాల్ రాజ్ నాయకులు వేణుగోపాల్ తలారి అంజయ్య మరి లింగయ్య నందు ఇందూరి మోహన్ ఎర్రోళ్ల పోచయ్య బోయిని శ్రీనివాస్ .బేగరి రవికుమార్. మద్దికుంట ప్రభాకర్ .రాజు. పాండు. శేషాద్రి. కరుణాకర్. కొనదొడ్డి ప్రభు. మల్లేశం .భూమయ్య. వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల నివారణకు కట్టుదిట్ట చర్యలు

**-- బౌరంపేట్, బహుదూర్‌పల్లి, గాగిలాపూర్‌లో ఫాగింగ్**

**- స్పెషల్ శానిటేషన్‌తో దోమల నివారణకు అడుగులు వేస్తున్న దుండిగల్ సర్కిల్**









**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ చర్యలను కట్టుదిట్టం చేసింది. దోమల నియంత్రణకు సాయంత్రం వేళల్లో ఫాగింగ్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.డీసీ ఆదేశాల మేరకు సర్కిల్ ఎంటమాలజీ విభాగం, ఎంటమాలజిస్ట్ ఎమ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం బౌరంపేట్, బహుదూర్‌పల్లి, గాగిలాపూర్ ప్రాంతాల్లో విస్తృతంగా ఫాగింగ్ చేపట్టారు. కాలనీలు, ప్రధాన రహదారులు, డ్రైనేజీలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా మందు పిచికారీ నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణలో భాగంగా ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారం ఉంటేనే దోమల నివారణ పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, అవసరమైతే మరిన్ని ప్రత్యేక డ్రైవ్‌లు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

# సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర మరింత పెరగాలి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని.. రాబోయే రోజుల్లో వారి పాత్ర మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని.. సంపూర్ణ విశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు. గత దశబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు..సొంత నిధులతో పరీక్ష సామాగ్రి తో పాటు మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**- అధ్యక్షుడిగా మెరుగు చంద్రమోహన్, కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్ ..**

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం టిఎస్ఐఐసీ కాలనీలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత, వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నూతన సభ్యులకు సభ్యత్వ పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



- సలహాదారులుగా వేంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్
- అధ్యక్షుడిగా..మెరుగు చంద్రమోహన్,
- ఉపాధ్యక్షులుగా.. దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు
- ప్రధాన కార్యదర్శిగా.. ముత్యం ముఖేష్ గౌడ్,
- సంయుక్త కార్యదర్శులుగా డి.శ్రీనివాస్, కె.వెంకట్
- కార్యనిర్వాక కార్యదర్శులుగా.. ఓ.నరసింహ, కీర్తి శ్రీనివాస్
- కోశాధికారిగా.. రామచంద్రమూర్తి
- కార్యవర్గ సభ్యులుగా.. గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయులు, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణలను ఎన్నుకునీ ప్రశాంత వాతావరణంలో కాప్ర ప్రెస్ క్లబ్ ఎన్నిక జరిగింది అని ఒక ప్రకటన లో తెలిపారు.



# ఇంటర్ పరీక్షల సందర్భంగా బందోబస్తు సిబ్బందితో సమీక్ష

**-- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌హెచ్‌ఓ**



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా ఏర్పాట్లను ఎస్‌హెచ్‌ఓ విజయవర్ధన్ సమీక్షించారు. బుధవారం పరీక్షలు ప్రారంభమైన దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద నియమించిన బందోబస్తు సిబ్బందితో సమావేశమై, శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా తగిన సూచనలు ఇచ్చారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎస్‌హెచ్‌ఓ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎలాంటి ఆందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు. పరీక్షల కాలంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# వేసవికి ముందే తాగునీటి భరోసా

**- దోమడుగు 9వ వార్డులో బోర్ పునరుద్ధరణ**

**- గుమ్మడిదల మున్సిపల్ ఛైర్మన్ కుమార్ గౌడ్**

**- వార్డు కౌన్సిలర్ మద్ది సోని శేఖర్ రెడ్డి**

**- స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభం**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలతో గుమ్మడిదల మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించింది. మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 9వ వార్డులో నిలిచిపోయిన బోర్ కారణంగా నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మున్సిపల్ ఛైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు.కొన్ని రోజులుగా బోర్ మోటార్ పనిచేయకపోవడం, నీటి మట్టం తగ్గిపోవడంతో స్థానికులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని తెలుసుకున్న ఛైర్మన్ వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి, అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టించారు. బోర్‌ను మరింత లోతుగా ప్రెస్సింగ్ చేసి మరమ్మతులు పూర్తి చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మళ్లీ ప్రారంభమైంది.వేసవిలో నీటి కొరత తలెత్తకుండా అవసరమైన చోట అదనపు బోర్లు త్రవ్వించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, మురళి, కత్తుల రమేష్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, ఆకుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి వైపు యువత అడుగులు

**- ఆర్థిక స్వావలంబనకు ఇదే మార్గం**

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు. గుమ్మడిదలకు చెందిన ఆంజనేయులు, ఆనంద్‌ల నూతన ఆటోలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగాలకే పరిమితమవకుండా స్వతంత్ర ఉపాధి మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిన్న వ్యాపారాలు, సేవారంగం, రవాణా రంగం వంటి విభిన్న అవకాశాలు యువతకు స్థిరమైన ఆదాయ వనరులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉంటే స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవచ్చని వివరించారు.స్వయం ఉపాధి వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ, దాసరి బుచ్చయ్య, నవీన్ యాదవ్, విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-నామ్ 2.0 తిప్పలు

**మొదటి రోజే కొత్త సాఫ్ట్‌వేర్‌తో ఇబ్బందులు.. శిక్షణ, సమాచారం లేకుండానే ఇన్‌స్టాల్**

**ఎనుమాముల, కేసముద్రం మార్కెట్లలో కాంటాలు ఆలస్యం**

**కాశీబుగ్గ/కేసముద్రం, ఫిబ్రవరి 25 :** వరంగల్ ఎనుమాములతో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్లలో బుధవారం రైతుల పంట ఉత్పత్తుల టెండర్లు ఆలస్యమయ్యాయి. ఈ-నామ్ విధానానికి వినియోగించే సాఫ్ట్‌వేర్ స్థానంలో కొత్త 2.0 వర్షన్‌ను మంగళవారం రాత్రి ఇన్‌స్టాల్ చేశారు. మార్కెట్ సిబ్బందికి, దడువాయిలకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, శిక్షణ ఇవ్వకుండానే మార్చడంతో బుధవారం రైతులు, వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు.ఎలా ఉపయోగించాలో తెలియకపోవడం, పంట ఉత్పత్తులకు అందించే లాట్ ఐడీ నంబర్ల జారీలో జాప్యం కావడంతో కాంటాలు నాలుగు గంటల పాటు నిలిచిపోయాయి. సాయంత్రం 4 గంటల వరకు వేచిచూసిన మార్కెట్ల అధికారులు పాత పద్ధతిలో కొనుగోళ్లు చేపట్టారు. మరో వారం రోజుల పాటు కూడా ఇదే పద్ధతే కొనసాగుతుందని తెలిపారు. కాగా, సంస్కరణల పేరుతో ప్రభుత్వం తెచ్చిన మార్పులు రైతులకు శాపంగా మారాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# శ్రీ ఆద్య అకాడమీ వద్ద ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు

**- పరీక్షా కేంద్రాలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**-- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల చర్యలు**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీ వద్ద పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా, సమయానికి తమ పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారావు మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ట్రాఫిక్ రద్దీ కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్య రహదారుల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించినట్లు వివరించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షల పలకరింపులతో ప్లకార్డులు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం ట్రాఫిక్ పోలీసుల సేవలను అభినందించారు. పరీక్షల కాలంలో విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# బివిఆర్ఐటి లో ఘనంగా బగ్గీల పోటీలు




**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//**
దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే 19వ ఎడిషన్ బాజా సే ఇండియా 2026, మెకానికల్ బాజా విభాగం, ఆధ్వర్యంలో, బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బీవీఆర్ఐటి, నర్సాపూర్ లో ఘనంగా ప్రారంభమైంది. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ నిర్వహి స్తున్న మెకానికల్ బాజా సె ఇండియా 2026 ప్రారంభోత్సవంలో, ముఖ్య అతిథి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, అంత ర్గత దహన యంత్రాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారుతున్న నేటి యుగంలో, అభివృద్ధి చెందుతున్న ఇ వి టెక్నాలజీల చుట్టూ ఉన్న అనిశ్చితుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఎఐ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల ప్రభావంతో వేగంగా మారుతున్న ప్రకృతి దృశ్యంలో, విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాజా వంటి కార్యక్రమాలు విద్యా ర్థుల బహిర్గతం, విశ్వాసాన్ని పెంపొందించడం కంపెనీలు చురుకుగా కోరుకునే నైపుణ్యాల అభివృద్ధికి గణనీయంగా దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆహ్వానం కోసం బి బివిఆర్ఐటి నిర్వహణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు బలంాజ్ సుబ్రమణ్యం, ఛైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, బాజా సే ఇండియా, స్వాగత ప్రసం గంలో వారు మాట్లాడుతూ ఈ పోటీ అనుభవాత్మక విద్యకు జాతీయ వేదికగా ఎలా ఎదిగిందో వివరించారు. పరిశ్రమ--విద్యాసంస్థల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరుస్తూ, భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాజా సే ఇండియా ట్రైలర్ టీజర్ ప్రదర్శించబడింది. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను ఎలా పెంపొందిస్తుందో వివరిస్తూ ఈ వీడియోలు కార్యక్రమానికి బలమైన నేపథ్యాన్ని అందించాయి. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ, "మా విద్యాసంస్థలో సాంకేతిక విద్యాభివృద్ధి మరియు వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం. వరుసగా మూడో సంవత్సరం బాజా సే ఇండియా నిర్వహించడం మా గౌరవం. యువ ఇంజినీర్లు నేర్చుకుని, సృజనాత్మకతను ప్రదర్శించి, ప్రతిభను చాటుకునే వేదికగా ఈ పోటీ నిలుస్తుంది" అని అన్నారు. టైటిల్ స్పాన్సర్ ప్రతినిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ -- రిటైల్, నిజామాబాద్, బిపిఎల్ సి వారు మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు. అరుణ్ జౌరా, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, జెకె టైర్ ఇండస్ట్రియల్ లిమిటెడ్ మాట్లాడుతూ, సుస్థిరత, భద్రత, ఆవిష్కరణలపై తమ సంస్థ కట్టుబాటును వెల్లడించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవ జీవిత సవాళ్లకు అన్వయించుకునే వేదికగా మెకానికల్ బాజా నిలుస్తుం దని అన్నారు. లలిత పాత్ర, కో-కన్వీనర్, బాజా సే ఇండియా, వారు మాట్లాడుతూ పోటీలో వైవిధ్యం సమగ్రతకు ప్రాధాన్యతనిచ్చే చర్యలపై వివరించారు. ఇది కేవలం సాంకేతిక నైపుణ్యాలనే కాకుండా నాయకత్వ లక్షణాలు మరియు జట్టు సహకారాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సయ్యద్ అలీ కన్వీనర్, బాజా సే ఇండియా 2026, హెచ్ ఆర్ మీట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ వేదిక ద్వారా కంపెనీలు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించగలు గుతున్నాయని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతోందని తెలిపారు. అనంతరం కృతజ్ఞతలు తెలియజేశారు. మెకానికల్ బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ తన మార్గదర్శకాల ప్రకారం ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొంటున్నారు. బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, శ్రీ మనోనిత్ సింగ్ మెనెజర్ బాపిరాజు అన్ని విభాగాధిపతులు, డీన్‌లు ఫ్యాకల్టీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆతిథ్య సంస్థ ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాములు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొని పోటీ పరిమాణం, లక్ష్యాలు, మరియు విద్యార్థులపై దీని ప్రభావం గురించి మీడియాతో పంచుకున్నారు. బాజా సే ఇండియా గురించిబాజా సే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడే బాజా సే ఇండియా ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతి గది బయట అనుభవాత్మక విద్యను అందించే జాతీయ స్థాయి పోటీ. అమెరికాలో సె ఇంటర్నెనల్ ద్వారా ప్రారంభమైన మినీ బాజా సె నమూనాను అనుసరించి, భారత్లో బాజా సే ఇండియా గా అభివృద్ధి చెందింది. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల విద్యార్థులు జట్లుగా కలిసి ఒక ఆల్-టెరైన్ వాహనాన్ని రూపకల్పన చేసి, డిజైన్ చేసి, తయారు చేసి, స్టాటిక్, డైనమిక్ మరియు నాలుగు గంటల ఎండ్యూరెన్స్ పరీక్షల ద్వారా తమ ప్రతిభను నిరూపిస్తారు. 2007లో కేవలం 27 జట్లతో ప్రారంభమైన ఈ పోటీ, నేడు 200కి పైగా జట్లతో బహుళ విభాగాలుగా విస్తరించింది. ప్రస్తుతం మెకానికల్ బాజా ఇంటర్నల్ కంబషన్, ఈ బాజా ఎలక్ట్రిక్ హచ్ బాజా హైడ్రోజన్ సి ఎన్ జి ఎ బాజా ఆటోనమస్ విభాగాలుగా నిర్వహించబడుతోంది. బీవీఆర్ఐటీ నర్సాపూర్, 1997లో స్థాపించబడిన స్వయం ప్రతిపత్తి గల ఇంజినీరింగ్ విద్యాసంస్థ. మెకానికల్ సె ఇండియా 2026కు ఆతిథ్య సంస్థగా క్యాంపస్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక వేదికలు మరియు నిర్వహణ సహకారాన్ని అందిస్తోంది. ఇదివరకూ బీవీఆర్ఐటీ, ఈ బాజా సె ఇండియా 2024 మార్చి 6--11, 2024 ఈ బాజా సె ఇండియా 2025 ఫిబ్రవరి 20--25, 2025 లను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం మెకానికల్ బాజా సె ఇండియా 2026ను ఆతిథ్యం ఇస్తూ, దక్షిణ భారతదేశంలో వరుసగా మూడు ఎడిషన్లను నిర్వహించిన ఏకైక విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. క్యాంపస్లో ప్రత్యేకంగా నిర్మించిన ఎటవి ట్రాక్ గో-కార్టింగ్ ట్రాక్ ఉన్నాయి. సస్పెన్షన్, బ్రేకింగ్, యాక్సిలరేషన్, మరియు మాన్యువరబిలిటీ పరీక్షల కోసం రూపొందించిన ఈ ట్రాక్లు దేశంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న అరుదైన ఆటోమోటివ్ పరీక్షా సదుపాయాలలో ఒకటిగా నిలుస్తున్నాయి

# "బస్తీబాట"లికార్యక్రమంలో భాగంగా ఈరోజు పటాన్ బస్తీలో పర్యటించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్లాపూర్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేయించిన వీధిలైట్ల పనితీరును పరిశీలించి,అవి సక్రమంగా పనిచేస్తున్నాయని నిర్ధారించారు. వీధిలైట్లు సరిగా పనిచేస్తుండటంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేయగా,వారి సంతృప్తే తనకు మరింత ప్రోత్సాహం ఇస్తుందని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ---"ప్రజలతో కలిసి నడవడమే నా రాజకీయ ధ్యేయం. సమస్యలు వినడమే కాదు... పరిష్కారం చూపడమే నా లక్ష్యం. ప్రజల కోసం -- ప్రజల మధ్య -- ప్రజలతో కలిసి నేను మందుకు సాగుతాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రహ్మాన్ భాయి, మొయిన్ భాయి, హైదర్ అలీ, బాబా, కైజర్, అబ్దుల్ రషీద్, అన్వర్, అసద్, నరసింహ, ఎం. శంకర్, శివ, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాల్‌రాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్, సురేష్ గౌడ్, నరసింహ,కాంపెల్లి శివ, అశోక్, సాయి, నవీన్, రావుల వెంకన్న, మల్లాపూర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఇంతియాజ్ బేగం, ఇజ్రత్ బానో తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ హోల్ సెల్ కాంటా మార్కెట్ కు ల్యాండ్(స్థలము) కేటాయించాలి..

**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్**

**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఈ రోజు 5 వ సాధారణ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ - మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్ మరియు వైస్ చైర్మన్ విఠల్ నాయక్ అనుమతితో పలు సమస్యలపై చర్చించటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అక్టోబర్ నవంబర్ మరియు డిసెంబర్ 2025 మాసపు ఆదాయ వ్యయములను పరిశీలించి ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో సమావేశంలో కొన్ని కీలక అంశాలు చర్చకు వచ్చాయని, వైస్ చైర్మన్ విఠల్ నాయక్ డైరెక్టర్లలు అల్లం పూర్ణ యాదవ్ మరియు నాగిళ్ల బాల్ రెడ్డి తో కలిసి కుషాయిగూడ హోల్ సెల్ కాంటా మార్కెట్ కు స్థిరమైన ప్రభుత్వ్ స్థలము కేటాయించాలని కోరామన్నారు. మరికొంత మంది సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మార్కెట్ లకు కాపౌండ్ వాల్ నిర్మించాలని ,కొన్ని మార్కెట్ లకు గవర్నమెంట్ ల్యాండ్ కేటాయించిలని కోరారన్నారు. త్వరలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి




మందుముల పరమేశ్వర్ రెడ్డి ని,జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ ని మరియు మంత్రివర్యులు తుమల నాగేశ్వరావు ని కలిసి పలు అంశాలపై వినతి పత్రం ఇస్తామని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ,చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 25:**




లనాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కన్నిరెడ్డి, తుకారం రెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బహుజన చాకలి అయిలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో సేవా కులాలపై దుశ్చర్యలకు పాల్పడుతున్న అగ్రవర్ణాల హంతకులందరినీ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేశాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానం కాదని అహంకారం ప్రదర్శించడం వలన ఈ ఘటన జరిగిందన్నారు. దేవుడి దగ్గరకు వెళ్లడానికి రూ. 100 రుసుం ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రశీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నరగంటల పాటు గణేష్ అనే రజక యువకుడిని చితకబాదారని మండిపడ్డారు. తన భర్తను కొట్టవద్దని, తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంత బతిమిలాడినా కాళ్లు మొక్కడానికి ప్రయత్నం చేసినా కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదన్నారు. సీఎం నోరు విప్పాలని వెంటనే హత్యానేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాలడుగుల సురేందర్, పారుపల్లి రవికుమార్, నాగపూరి సంతోష్, హరి, సుంకరి రాజు, చీకటి శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

# జీడిమెట్లలో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- 11 కేంద్రాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు -- పొరపాటున వేరే సెంటర్లకు వచ్చిన విద్యార్థులకు తక్షణ సహాయం**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మొత్తం 11 పరీక్షా కేంద్రాలలో పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. సీపీ ఆదేశాల మేరకు ప్రతి కేంద్రం వద్ద తగిన పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పరీక్ష కేంద్రాల పరిసరాలలో అనవసరంగా జనాలు గుంపులు గుంపులుగా చేరకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు."విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా మార్గదర్శక చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వివరాలు తెలియక పొరపాటున వేరే సెంటర్లకు వచ్చిన విద్యార్థులను పోలీసులు వెంటనే గుర్తించి, ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. మొదటిరోజు నలుగురు విద్యార్థులను సకాలంలో సరైన కేంద్రాలకు పంపించి పరీక్షలు రాయడానికి సహకరించారు. ఈ చర్యలతో విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఏసీపీ పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను



పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగించాలని సిబ్బందికి ఆదేశించారు. పరీక్షల సజావు నిర్వహణలో జీడిమెట్ల పోలీసుల సమన్వయం మరోసారి ప్రజానిబద్ధతను చాటిందని స్థానికులు



అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే తరహా భద్రతా చర్యలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.